


గంగాధరలో స్వచ్ఛతా హీ సేవా ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్డీవో



కురిక్యాలలో ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచ్ నవీన్‌రావు, గ్రామస్తులు

# ప్రజారోగ్యానికి పరిశుభ్రతే ముఖ్యం

**● స్వచ్ఛతా హీ సేవా ముగింపు కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీలత, డీపీవో వీరబుచ్చయ్య**

గంగాధర, అక్టోబర్ 2: వ్యక్తిగత, ఇంటి, పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యానికి భద్రత చేకూరుతుందని డీఆర్డీవో శ్రీలత, డీపీవో వీరబుచ్చయ్య అన్నారు. సోమవారం గంగాధర మండలకేంద్రంలో సర్పంచ్ మడ్లపెల్లి గంగాధర్ అధ్యక్షతన నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా ముగింపు కార్యక్రమానికి డీఆర్డీవో, డీపీవో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తను వేరుగా సేకరించి గ్రామ పంచాయతీ వాహనం వచ్చిన సమయంలో అందులో వేయాలని సూచించారు. చెత్త నుంచి సంపద తయారవుతుందని, నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకరంగా మారి అనారోగ్యానికి దారితీస్తుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు బదులుగా బట్ట సంచులను వాడాలని సూచించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించి వారికి సబ్బులు, నూనె, ఇతర సామగ్రిని అందజేశారు. యూనిసెఫ్ సమన్వయకర్త కిషన్‌స్వామి, స్వచ్ఛ భారత్ సమన్వయకర్త రమేశ్, డాక్టర్ వెంకటేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సామంతుల శ్రీనివాస్, స్వచ్ఛ భారత్ ప్రతినిధి వేణు, యూనిసెఫ్ క్లస్టర్ ఫెసిలిటేటర్ తాళ్ల వెంకటేశ్, డీపీఎం శ్రీనివాస్, సర్పంచులు మేచినేని నవీన్‌రావు, జోగు లక్ష్మీరాజం, వేముల దామోదర్, ఏపీఎం పవన్‌కుమార్, ఏపీవో లోకేశ్వరి, వారుసభ్యులు లక్ష్మీనారాయణ, ఎల్లరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌టౌన్: కోర్టు ఆవరణలో స్వచ్ఛ భారత్‌లో శ్రమదానం చేస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది

### స్వచ్ఛతా హీ సేవా గ్రామ సభలు

గంగాధర, అక్టోబర్ 2: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం స్వచ్ఛతా హీ సేవా ముగింపు గ్రామ సభలను సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్లనే ఆరోగ్యంగా ఉండొచ్చని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీల వద్ద స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పలు గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా

సైదాపూర్, అక్టోబరు 2: మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయాగ్రామాల్లో సర్పంచులు గంట పాటు శ్రమదానం నిర్వహించారు. వెన్కేపల్లిలో సర్పంచ్‌ల పోరం మండలాధ్యక్షుడు కొండ గణేశ్ శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు సిబ్బంది ఉన్నారు.



వెన్కేపల్లిలో శ్రమదానం చేస్తున్న సర్పంచ్‌ల పోరం అధ్యక్షుడు కొండ గణేశ్



మల్లాపూర్‌లో గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ శంకరయ్య

## పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

తెలంగాణచౌక్, అక్టోబర్ 2: పెరిక (పురగిరి క్షత్రియ) కుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి చైర్మన్ వీరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెరిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం చేపట్టిన దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెరిక కులస్తులు సామాజిక, రాజకీయంగా ఎంతో వెనుబడి ఉన్నారని, పెరిక కులస్తుల అభివృద్ధి కోసం రూ. 500 కోట్ల బడ్జెట్‌తో పెరిక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. దీక్ష శిబిరంలో పెరిక కుల ఐక్యత వైస్ చైర్మన్ మునిందర్, నాయకులు సురేందర్,ప్రభాకర్,అశోక్,పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ

కొడిమ్యాల, అక్టోబర్ 2 : పూడూర్‌లో సోమవారం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య శ్రీ కార్డులను సర్పంచ్ పెద్ది కవిత–రవికుమార్, ఉప సర్పంచ్ బండ లింగారెడ్డి పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆయుస్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డులు కలిగి ఉండాలన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గసభ్యుడిగా మణికంఠరెడ్డి

తెలంగాణచౌక్,అక్టోబర్ 2: ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నగరానికి చెందిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి ఎన్నికయ్యారు. బీహార్ రాష్ట్రంలోని బేగుసరాయి పట్టణంలో సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 1 వరకు నిర్వహించిన జాతీయ మహాసభల్లో ఆదివారం ముగింపు రోజున కసిరెడ్డి మణికంఠరెడ్డి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైనట్లు ప్రకటించారు. 2011లో ఏఐఎస్ఎఫ్‌లో చేరిన మణకంఠరెడ్డి 2015లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, నూతన కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా, 2017లో జిల్లా కార్యదర్శిగా బాధ్యతలను నిర్వహించారు. అనంతరం 2022లో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై ఇప్పటికీ కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ విద్యారంగాన్ని కాషాయికరణం చేయాలని కుట్రలు చేస్తుందన్నారు. నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగంపై కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను పోరాటాలతో అడ్డుకుంటామని హెచ్చారించారు. కాగా మణికంఠరెడ్డిని జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, కార్యదర్శి మచ్చ రమేశ్, సహాయ కార్యదర్శి సాగర్, హేమంత్, విష్ణు అభినందించారు.

## చట్ట సభల్లో బీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి

తెలంగాణచౌక్, అక్టోబర్ 2: పార్లమెంట్ ఆమోదించిన చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లులో బీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రాజ్యాధికార కమితి జిల్లా అధ్యక్షుడు కడారి ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లులో అణగారిన వర్గాల మహిళ వాట ప్రకటించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో ఆమోదం పొందినంత మాత్రన మహిళలకు న్యాయం చేకూరినట్లు కాదని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల వాటా ఎంతో తెలుపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కోటేశ్, బండి మల్లయ్య, వెంకటేశ్వర్లు, రజనీకాంత్, బీరన్న పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో నష్టపోతే న్యాయం పొందండి

**● రైతులకు కరీంనగర్ వినియోగదారుల మండలి సూచన**

విద్యానగర్, అక్టోబర్ 2: నకిలీ విత్తనాల పట్ల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కరీంనగర్ వినియోగదారుల మండలి తగు సూచనలు చేస్తూ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. నాణ్యతా ప్రమాణాలు పాటించే కంపెనీలను ఎంపిక చేసుకోవాలని, తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, పంట చేతికి వచ్చేంత వరకు విత్తనాల కవర్లు, శాంపిల్ విత్తనాలు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నారు. మొలకెత్తే, పూత సమయంలో ఏమైనా లోపం ఉంటే సంబంధిత వ్యవసాయాధికారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. విత్తనాల్లో లోపం ఉన్నా, పంట దిగుబడి కంపెనీ వారు సూచించిన ప్రకారం లేకపోయినా వ్యవసాయాధికారి పరిశీలన నిమిత్తం తీసుకురావాలన్నారు. రైతులకు ఎటువంటి నష్టం జరిగినా వినియోగదారుల ఫోరంను ఆశ్రయించి నష్ట పరిహారం పొందొచ్చని కరీంనగర్ వినియోగదారుల మండలి బాధ్యులు సయ్యద్ ముజఫర్, ఆర్ వెంకటేశ్వర్లు, రఘురాం, లక్ష్మణ్‌కుమార్, కోల రాంచంద్రారెడ్డి, ప్రకాశ్ హోళ్లా, చంద్రప్రభాకర్ తెలిపారు.

## సహకార సంఘం పాలకవర్గానికి సన్మానం



సహకార సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి, పాలకవర్గసభ్యులను సన్మానిస్తున్న పడమటివాడ రైతు సంఘం సభ్యులు

చొప్పదండి,అక్టోబర్ 2: దేశంలోనే ఉత్తమ సహకార సంఘంగా ఎంపికై అవార్డు పొందడంపై చొప్పదండి పడమటి వాడ రైతు సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వెల్మమల్లారెడ్డి, కార్యదర్శి తిరుపతిరెడ్డి, పాలకవర్గ సభ్యులను వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పడమటి రైతు సంఘం అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడారు. చొప్పదండి రైతు సంఘం దేశంలోనే ఉత్తమ సహకార సంఘంగా ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అలాగే సంఘం మరింత అభివృద్ధి చెంది, మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి , కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి, పాలకవర్గ సభ్యులు ఆనంద్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, రాజిరెడ్డి, మల్లయ్య, మల్లారెడ్డి, కొమురయ్య, తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుర్రం మల్లారెడ్డి, గుర్రం భూంరెడ్డి, వెలమ రాజిరెడ్డి, లోక రాజేశ్వరరెడ్డి, ఉస్కె శేషు, గుర్రం రవీందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పదోన్నతులు పొందిన పద్మశాలీలకు సన్మానం



పదోన్నతులు పొందిన పద్మశాలీ ఉద్యోగులను సన్మానిస్తున్న సభ్యులు

చొప్పదండి, అక్టోబర్ 2: పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుకెళ్లడం సంతోషకరమని, వారిని సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానని మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి తెలపారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని భక్తమార్కండేయ ఆలయంలో పట్టణ పద్మశాలీ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దండె రాజయ్య ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో పదోన్నతులు పొందిన పద్మశాలీ ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన పట్టణానికి చెందిన బొద్దుల గంగయ్య, పీజీహెచ్‌ఎంగా పదోన్నతులు పొందిన దండె రాజశేఖర్, అనుమల్ల ప్రభాకర్, పోతు ప్రభాకర్, గోరంటల సుదర్శనంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఇప్పనపెల్లి సాంబయ్య , మాజీ ఎంపీటీసీ ఎలిగేటి తిరుపతి, పట్టణ పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షుడు, పవరూలూం యజమాన్యం మండలాధ్యక్షుడు ఎన్నం మునీందర్, వల్లాల నగేశ్, క్యాతం పురుషోత్తం, దండె లింగన్న, దూస రాము, దూస లక్ష్మీనర్సయ్య, ఎలిగేటి శ్రీనివాస్, గాజుల రాజ్‌కుమార్, భోగ హరికిషన్, సిరిపురం మల్లేశం, పెంటి భూమన్న, సిరిపురం గంగారాం, చెటుపెల్లి శ్రీనివాస్, మహేశుని మల్లేశం, దండె క్రిష్ణ, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంకష్టహర చతుర్థి పూజలు

కరీంనగర్ రూరల్, అక్టోబరు 2: సంకష్టహర చతుర్థి సందర్భంగా సోమవారం కరీంనగర్ మండలంలోని నగునూర్ గ్రామంలో పరివార సమేత దుర్గాభవాని, లక్ష్మీగణపతి ఆలయంలో సంకష్టహర చతుర్థి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మాధికారి మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో లక్ష్మీగణపతి స్వామికి విశేష అభిషేకం, ఫల పంచామృతాభిషేకం, విశేష హారతి, పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు పవన్‌కృష్ణశర్మ వైభవంగా నిర్వహించారు. ఈ పూజలలో అలయ కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.